# నేడు మంచిర్యాలకు మంత్రి హరీశ్‌రావు

- మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో పర్యటించనున్న వైద్యారోగ్య శాఖ మాత్యులు
- రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఏర్పాట్లు పరిశీలించిన విప్ బాల్క సుమన్, అధికారులు

మంచిర్యాల, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నేడు పర్యటించనున్నారు. మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. హాజీపూర్ మండలం పడ్తనపల్లిలో రూ.85 కోట్లతో నిర్మించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌తో మండలంలోని 10 వేల ఎకరాలకు సాగు నీరు అందనున్నది. అనంతరం దొనబండ గ్రామంలో నిర్వహించే ప్రగతి నివేదన సభలో మంత్రి పాల్గొంటారు. అక్కడి నుంచి చెన్నూర్‌కు చేరుకొని రూ.10 కోట్లతో నిర్మించిన 50 పడకల దవాఖానను మంత్రి ప్రారంభిస్తారు. మున్సిపల్ నిధులు, టీయూఎఫ్ఐడీసీ నిధులు, ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి ద్వారా మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులను అంకురార్పన చేస్తారు. చెన్నూర్ పట్టణంలో రూ.2 కోట్లతో నిర్మించే మోడ్రన్ ధోబీఘాట్ పనులు, టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.23 కోట్లతో చేపట్టే పనులకు భూమి పూజ చేస్తారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.20 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పూర్తి కావచ్చిన దృష్ట్యా, ఆ పనులకు కూడా మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేస్తారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించే రోడ్‌షోలో మంత్రి పాల్గొననున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో మంచిర్యాల జిల్లాకేంద్రంతో పాటు దొనబండలో భారీ ఏర్పాట్లు చేశారు. మంచిర్యాల, నస్పూర్ పట్టణాల నుంచి సభ నిర్వహించే దొనబండకు భారీ బైక్ ర్యాలీ తీయనున్నారు. బహిరంగ సభకు వేలాది మంది హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. చెన్నూర్ పట్టణంలో నిర్వహించే రోడ్‌షోకు యంత్రాంగం, అధికారులు పటిష్ట భద్రత ఉండేలా చూస్తున్నారు. చెన్నూర్ పట్టణం మొత్తం జెండాలు, భారీ కటౌట్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

### మంచిర్యాల జిల్లాలో మంత్రి హరీశ్‌రావు టూర్ షెడ్యూల్ ఇదే..

- ♦ శనివారం ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి 8.30 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
- ♦ ఉదయం 10.30 గంటలకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట పోలీస్ బెటాలియన్‌కు చేరుకుంటారు.
- ♦ ఉదయం 10.45 గంటలకు బెటాలియన్ నుంచి బయల్దేరి 11 గంటలకు దొనబండ గ్రామానికి చేరు కుంటారు. అక్కడ పడ్తనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు.
- ♦ ఉదయం 11.30 గంటలకు అక్కడి నుంచి బయల్దేరి ఉదయం 11.45 గంటలకు గుడిపేట పోలీస్ బెటాలియన్‌కు వస్తారు. అక్కడ 11.50 గంటలకు హెలిక్యాప్టర్‌లో బయల్దేరి చెన్నూర్ మినీ స్టేడియానికి చేరుకుంటారు.
- ♦ చెన్నూర్‌లో 50 పడకల దవాఖానను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
- ♦ అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించే రోడ్‌షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.45 గంటలకు భోజనం చేసి హెలిక్యాప్టర్‌లో తిరిగి వెళ్తారు.

## నెరవేరనున్న ఏండ్ల కల


చెన్నూర్ రూరల్, అక్టోబర్ 6: ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషితో ఏండ్ల కల నేరవేరింది. మండలంలోని సుద్దాల వాగుపై నిర్మించిన వంతెనను మంత్రి హరీశ్ రావు నేటి ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. బాల్క సుమన్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి వంతెన నిర్మాణానికి నుంచి రూ. 15 కోట్ల నిధులు మంజూరు చేయించారు. తర్వాత మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పనులు ప్రారంభించి త్వరగానే పూర్తి చేయించారు. నూతన బ్రిడ్జి అందుబాటులోకి వస్తే సుద్దాల, కిష్టంపేట, కమ్మరిపల్లి, గంగారం, కాచన్‌పల్లి గ్రామస్తుల కష్టాలు తీరుతాయని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పడ్తనపల్లి లిఫ్ట్ పనులకు శంకుస్థాపన

హాజీపూర్, అక్టోబర్ 6 : మండలంలోని పడ్తన్‌పల్లి గ్రామ శివారులో రూ. 80.50 కోట్లతో నిర్మించే లిఫ్ట్ పనులకు మంత్రి హరీశ్ రావు శనివారం భూమి పూజ చేయనున్నారు. ఇప్పుడు పడ్తన్‌పల్లి లిఫ్టు ఏర్పాటుతో 8 వేల ఎకరాల భూమి సాగులోకి రానున్నది. ఒక్క టీఎంసీ సామర్థ్యంతో లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 42వ కడెం డిస్ట్రిబ్యూటర్ కెనాల్ కింద ఉన్న లక్షెట్టిపేట మండలంలోని కొన్ని గ్రామాలతో పాటు హాజీపూర్ మండలంలోని భూములకు సాగు నీరు అందనున్నది. మండలంలో 7,500 ఎకరాల భూమి, 9 గ్రామాలు ప్రాజెక్టు ముంపునకు గురైయ్యాయి. గతంలో కడెం కాలువ, గూడెం ఎత్తి పోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని 30వేల ఎకరాలకు సాగు నీరు అందించేవారు. ఆయకట్టు చివర ఉన్న హాజీపూర్ మండలానికి సాగు నీరు పూర్తి స్థాయిలో అందకపోవడంతో ముంపు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలోనే లిఫ్ట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దివాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం స్పందించి ప్రతిపాదనలు పంపాలని నీటి పారుదల శాఖ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే దివాకర్ రావు వారితో కలిసి మండలంలోని పడ్తన్‌పల్లి, కర్ణమామిడి గ్రామాల మధ్య అనువైన ప్రాంతాన్ని పరిశీలించి ప్రాథమిక నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు. దాని ఆధారంగా లిఫ్టు ఇరిగేషన్ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తూ కొద్ది రోజుల క్రితం జీవో జారీ చేయడంతో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దివాకర్ రావుకు మండల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# సకల సౌకర్యాల సర్కారు దవాఖాన

- చెన్నూర్‌లో కార్పొరేట్‌కు దీటుగా 50 పడకల హాస్పిటల్
- విప్ బాల్క సుమన్ ప్రత్యేక చొరవతో నిర్మాణం
- నేడు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభం



దవాఖానలో ఇన్ పేషెంట్ రోగుల కోసం నిర్మించిన వార్డులు

చెన్నూర్, అక్టోబర్ 6 : చెన్నూర్ పట్టణంలో సకల సౌకర్యాలతో నిర్మించిన 50 పడకల దవాఖానను ఈ నెల 7న (నేడు) రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. ప్రభుత్వ విప్, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ కృషితో ప్రభుత్వం కార్పొరేట్‌కు దీటుగా అన్ని వసతులతో భవనాన్ని నిర్మించింది.ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూర్‌లోని సర్కారు దవాఖానను పలుమార్లు సందర్శించి, భవనంతో పాటు సదుపాయాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సంఖ్య, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అయితే పాత భవనంలోనే దవాఖాన నడుస్తుండడం, పైకప్పు పెచ్చులు ఊడిపోతుండేది. ఆపరేషన్ థియేటర్‌తో పాటు రోగుల వార్డులు కూడా అధ్వానంగా ఉండేవి. వీటిని గమనించిన బాల్క సుమన్ పాత దవాఖాన భవనం స్థలంలోనే సకల సదుపాయాలతో నూతన భవనాన్ని నిర్మించాలని భావించారు. అంతేగాకుండా దవాఖానను వైద్యారోగ్యశాఖ పరిధి నుంచి వైద్య విధాన పరిషత్ పరిధిలోకి మార్చాలని కోరుతూ పలుమార్లు సీఎం కేసీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. దీంతో ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి రూ 10 కోట్ల నిధులను మంజూరు చేసింది. అలాగే దవాఖాన పరిధిని వైద్యారోగ్య శాఖ నుంచి వైద్య విధాన పరిషత్ పరిధిలోకి తీసుకువచ్చింది. నూతన భవనం నేటి నుంచి అందుబాటులోకి రానుండగా, రెండు రోజుల క్రితమే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ భవనాన్ని పరిశీలించారు.

### సకల వసతులతో నూతన భవనం

సకల సౌకర్యాలతో కార్పొట్ దవాఖానకు దీటుగా (జీ+వన్) గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులుగా నూతన భవనాన్ని నిర్మించారు. ఇరువైపులా రెండు విశాలమైన ప్రారంభ ద్వారాలతో లోనికి వెళ్లవచ్చు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మొదటి ప్రవేశ ద్వారం దగ్గరే రిషిప్షన్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. అలాగే గ్రౌండ్ ఫ్లోర్‌లో విశాలమైన మూడు ఆపరేషన్ థియేటర్లను నిర్మించారు. అత్యవసర వైద్య సేవల కోసం (ఐసీయూ) రెండు గదులు, రోగులను పరీక్షించేందుకు డాక్టర్ల కోసం ఏడు ప్రత్యేక గదులు, వైద్య సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎం)లు, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం ప్రత్యేక గదులు, ఎక్స్‌రే ప్లాంట్, ల్యాబ్, రక్త నిధి కోసం ప్రత్యేక గదులు, మొదటి అంతస్తులో విశాలంగా ప్రసూతి, పిల్లలు, ఇతర రోగుల కోసం వేర్వేరుగా మూడు వార్డులు నిర్మించారు. అలాగే మందులు, దవాఖానకు సంబంధించిన వస్తువులను భద్రపర్చేందుకు ప్రత్యేకంగా స్టోర్ రూంలు, నిరంతరం ఇన్ పేషెంట్ రోగులను పర్యవేక్షించే డాక్టర్లు, వైద్య సిబ్బంది కోసం ప్రత్యేక గదులను నిర్మించారు. రోగులు, వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు వెళ్లేందుకు మె ట్లతో పాటు ర్యాంపు, లిఫ్ట్, మూత్రశాలలను, మరుగుదొడ్లు, తాగు నీటి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### అందుబాటులోకి మరిన్ని వైద్య సేవలు

వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వెళ్లిన తర్వాత సర్కారు దవాఖాన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మారడంతో రోగులకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. సుమారు వివిధ రకాల వైద్య నిపుణులైన 15 మంది డాక్టర్లు రోగులకు చికిత్స అందించనున్నారు. దవాఖానలో సూపరింటెండెంట్, రెసిడెన్సి మెడికల్ డాక్టర్లు ఇద్దరు, మత్తు డాక్టర్, సర్జన్ డాక్టర్, స్త్రీలు, పిల్లల వైద్య నిపుణులతో పాటు పలువురు వైద్య నిపుణులు రోగులకు సేవలు అందించనున్నారు.

### ఎంతోమందికి ఉపయోగం

ఈ సర్కారు దవాఖానతో ఈ ప్రాంత ప్రజలకే కాకుండా మహారాష్ట్ర వాసులకు కూడ ఎంతో ఉపయోగపడనున్నది. ప్రస్తుతం చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల ప్రజలే కాకుండా మహారాష్ట్ర నుంచి కూడ ప్రజలు వివిధ వైద్య సేవల కోసం దవాఖానకు వస్తుంటారు. తెలంగాణ–మహారాష్ట్రకు మధ్యన జాతీయ రహదారి ఉండడం, అంతేగాకుండా మహారాష్ట్రలో వైద్య సేవలు అంతంతమాత్రంగానే ఉండడంతో అక్కడి నుంచి రోగులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు.

### చెన్నూర్ నియోజవకర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం



చెన్నూర్ నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకు దీటుగా చెన్నూర్ నియోజకవర్గాన్ని ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ ఆశీస్సులతో కోట్లాది రూపాయల నిధులతో ఇప్పటికే అనేక పనులు చేపట్టినం. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో చెన్నూర్‌లో 50పడకల నూతన దవాఖాన భవనాన్ని నిర్మించినం. అలాగే వంద పడకల దవాఖాన నిర్మాణానికి రూ 40 కోట్లు మంజూరు కావడంతో పనులు శరవేగంగా సాగుతున్నాయి. దీంతో నియోజకర్గంలోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

-బాల్క సుమన్ (ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెన్నూర్)

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-AII

CHANGE OF NAME
I, CHITKESHI ISHAAN (Old Name) R/o. H.No. 1-3-132/4, Shastrinagar, Nirmal, hereby declare that I have changed my name as CHITKESHI ISHAAN SAI (New Name)

CHANGE OF NAME
I, CHITKESHI VIHAAN (Old Name) R/o. H.No. 1-3-132/4, Shastrinagar, Nirmal, hereby declare that I have changed my name as CHITKESHI VIHAAN SAI (New Name)

CHANGE OF NAME
I, AYAN KHAN S/o. MUNEER KHAN (Old Name) R/o. H.No. 1-2-100/46, Madina Colony, Nirmal hereby declare that I have changed my name as Mohammed Ayan Khan S/o. Mohammed muneer Khan (new Name)

CHANGE OF NAME
I, AMAN KHAN S/o. MUNEER KHAN (Old Name) R/o. H.No. 1-2-100/46, Madina Colony, Nirmal hereby declare that I have changed my name as Mohammed Aman Khan S/o. Mohammed muneer Khan (new Name)

PLOT FOR SALE
★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677